ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 288 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 25 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## ముగిసిన సీఎం రేవంత్‌రెడ్డి
# దావోస్ పర్యటన

హైదరాబాద్, జనవరి 24 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగిసింది. రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా సాగిన ఆయన పర్యటన విజయవంతమైంది. దుబాయ్ మీదుగా శుక్రవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ ప్రశంసించారు. కాగా, దావోస్‌లో వివిధ సంస్థలతో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తాజా ఒప్పందాలతో సరికొత్త రికార్డు సృష్టించగా.. దాదాపుగా 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం భారీగా పెట్టుబడులు సమీకరించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డులు నెలకొల్పింది. మొత్తం రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు సాగగా.. గతంతో పోలిస్తే ఈసారి మూడింతలకు మించి ఇన్వెస్ట్‌మెంట్స్ సమీకరించింది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది.



### ప్రముఖ సంస్థల పెట్టుబడుల వివరాలివే..
అమెజాన్ వెబ్ సర్వీసెస్ - రూ.60 వేల కోట్లు
మేఘా ఇంజినీరింగ్ సంస్థ - రూ.15 వేల కోట్లు
హెచ్‌సీఎల్ సంస్థ - రూ.10 వేల కోట్లు, జేఎస్‌డబ్ల్యూ - రూ.800 కోట్లు, విప్రో - రూ.750 కోట్లు, రూ.500 కోట్లతో స్కైరూట్ ఏరో స్పేస్ తయారీ, పరీక్షా కేంద్రం టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ రూ.15 వేల కోట్ల ప్రాజెక్టులకు ఒప్పందం. రూ.5 వేల కోట్ల పెట్టుబడికి అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ ఒప్పందం. రూ.7 వేల కోట్ల పెట్టుబడికి మైత్రా గ్రూప్ ఎంవోయూ. అక్షత్ గ్రీన్ టెక్ - రూ.7 వేల కోట్లు, బ్లాక్ స్టోన్ - రూ.4,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. వీటితో పాటు ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ సంస్థలు తమ ప్రాంగణాలను పెద్దఎత్తున విస్తరించనున్నట్లు ప్రకటించాయి. ఎక్లాట్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ నూతన ప్రాంగణాన్ని నెలకొల్పనుండగా.. సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ..మిగతా 2లో



## కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో
# తీవ్ర అసంతృప్తి
### మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. కేసీఆర్ సీఎం
### సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కేటీఆర్


రాజన్న సిరిసిల్ల, జనవరి 24 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం ..మిగతా 2లో

## మెగా కృష్ణారెడ్డి కోసం
# దావోస్ వెళ్లాలా?
### గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు
### బాబుకు రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తున్నారా
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్, జనవరి 24 (ప్రభాత ఉదయం): మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

## గత పదేళ్లలో
# బీఆర్ఎస్ చేసిందేమీ లేదు
### అప్పులకుప్పకు వడ్డీలు కట్టలేక పోతున్నాం
### దావోస్‌లో తెలంగాణకు భారీగా పెట్టుబుడులు
### పటాన్‌చెరు కాంగ్రెస్ వ్యవహారంపై విచారణ
### మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్



హైదరాబాద్, జనవరి 24 (ప్రభాత ఉదయం): భారాస గత పదేళ్లలో రాష్ట్రాక్రి చేసిందేమీ లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులూ పెద్దగా ఏమీ లేవని చెప్పారు. ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే పెట్టుబడిదారులకు నమ్మకం కుదిరింది. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకొచ్చాయి. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడం.. ఆచరణ సాధ్యంకాని హామీలివ్వడమే భారాస పని. గత ప్రభుత్వ పాలనతో నెలకు రూ.ఆరున్నర వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. మంచి పనులు జరుగుతున్నప్పుడు ప్రశంసించడం నేర్చుకోండి. తాజాగా రాష్ట్రానికి రానున్న పెట్టుబడులతో 50వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది' అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టుబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ..మిగతా 2లో



## సీఐడీకి
# కిడ్నీ రాకెట్ కేసు
### ఎవరినీ ఉపేక్షించేది లేదన్న మంత్రి

హైదరాబాద్, జనవరి 24 (ప్రభాత ఉదయం): కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందన్న మంత్రి పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, ఈ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి హెచ్చరించారు. ఈ కేసులో ఇప్పటికే 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో అలకానంద ఆస్పత్రి చైర్మన్ సుమంత్, మరో వ్యక్తి గోపి ఉన్నారు. మిగతా నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఆరు నెలలుగా అలకానంద ఆస్పత్రి కేంద్రంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నట్లు విచారణలో తేలింది. ఒక్కో శస్త్ర చికిత్సకు రూ. 50 లక్షలు వసూలు చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# మీర్‌పేట్ మర్డర్ కేసులో మరింత లోతుగా విచారణ



### కాలిన స్థితిలో దొరికిన మాధవి వెంట్రుకలు
### ఇంట్లోనే కాల్చివేసినట్లు భావిస్తున్న పోలీసులు
### డీఎన్ఏ పరీక్షల కోసం ల్యాబ్‌కు తరలింపు

హైదరాబాద్, జనవరి 24 (ప్రభాత ఉదయం): హైదరాబాద్‌లోని మీర్‌పేట్ మహిళ మర్డర్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు రెండుసార్లు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. నిందితుడు గురుమూర్తి పోలీసులకు పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. గురువారం పిల్లల స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. సంక్రాంతికి ఊరెల్లి వచ్చిన తర్వాత కూతురు అమ్మ ఎక్కడ అని అడిగితే తన తండ్రి మౌనంగా ఉండిపోయినట్లు చెబుతోంది. ఇంట్లో భరించలేని దుర్వాసన వచ్చిందని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అటు, గురుమూర్తి ఇంటిని పోలీసులు మరోసారి తనిఖీ చేశారు. గురుమూర్తి తన భార్య మాధవి శరీర భాగాలను ఇంట్లోనే కాల్చిన ఆనవాళ్లను గుర్తించారు. మాధవి హెయిర్ శాంపిల్స్ కాలిన స్థితిలో దొరికాయి. వీటికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆ నివేదిక ఆధారంగా నేర నిరూపణ సాధ్యమని భావిస్తున్నారు. ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ ద్వారా ఇంట్లో రక్తపు మరకలు గుర్తించారు. నిందితుడు గురుమూర్తి పూటకో మాట చెబుతూ పొంతన లేని సమాధానాలు చెప్తుండడంతో పోలీసులు షాక్ అవుతున్నారు. తన భార్యను తానే చంపినట్లు నేరం అంగీకరించిన నిందితుడు.. ఆ తర్వాత ఆధారాలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ..మిగతా 2లో

# పసిడి ధరలు మరింత పైపైకి
### 83 వేలు దాటిన పదిగ్రాముల బంగారం ధర



న్యూఢిల్లీ, జనవరి 24 (ప్రభాత ఉదయం): బంగారం ధర మరోమారు అందనంతంగా అమాంతంగా మరింత పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో దీనికి భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల పసిడి ధర రూ.83 వేలు దాటింది. ఈ మార్కు దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి రూ.200 పెరిగి రూ.83,100కి చేరుకున్నట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది.



పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న డి ఈ ఓ అబ్దుల్ ఘని

## విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించాలి

### డీఈఓ మహమ్మద్ అబ్దుల్ ఘని

### నేటి బాలలే రేపటి ఓటర్లు.. డీఈఓ మహమ్మద్ అబ్దుల్ ఘని

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి24(ప్రభాత ఉదయం) విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించాలని జిల్లా విద్యాధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని అన్నారు. శుక్రవారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల నందు జిల్లాలోని అన్ని యాజమాన్యాల విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఉద్దేశించి డిఈఓ అబ్దుల్ ఘని మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి ఓటర్లు కావున విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడం చాలా కీలకం అని అన్నారు. అదేవిధంగా ఓటును ప్రలోభాల కురి కాకుండా మంచి వ్యక్తులకు ఓటేయాలని, 100% పోలింగ్ జరగాలని, 18 సంవత్సరాలకే విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి డీఈఓ చేతుల మీదుగా అందజేశారు. ఉపన్యాస పోటీలలో కృష్ణప్రియ (ప్రాక్టీసింగ్ హై స్కూల్, గద్వాల్), శిరీష (జెడ్పీహెచ్ఎస్ పాల్వాయి) విజేతలుగా నిలిచారు. వ్యాసరచన పోటీలలో నవిత (జడ్పీహెచ్ఎస్ ధరూర్), నేతాజి (ప్రాక్టీసింగ్ హై స్కూల్ గద్వాల్), క్విజ్ పోటీలలో శివ శంకర్, లక్ష్మీ (ప్రాక్టీసింగ్ హై స్కూల్ గద్వాల్ ), ఫర్వాన్, కిషోర్( ధరూర్ ) గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారులు హంపయ్య, శాంతి రాజు, అధికారి, డిసిఇబి సెక్రెటరీ ప్రతాప్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్వాయి లక్ష్మీనారాయణ, కొండాపురం ప్రతాప్, విజయ్ భాస్కర్ రెడ్డి, , శ్రీహరి, మహేందర్, రాజు సాగర్, రహీమత్, రామకృష్ణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.




అధికారులతో వాగ్వివాదం చేస్తున్న బిజెపి నాయకులు

## గ్రామ సభలో గందరగోళం

### ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ బిజెపి నాయకుల ఆందోళన

కొత్తకోట, జనవరి 24(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 13 వార్డు, లో ని బస్తీ దవఖాన ఆవరణంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన అర్హులైన వారికి జాబితాలో పేర్లు లేవని తప్పులు జరిగాయి అంటూ బిజెపి పార్టీ నాయకులు గ్రామ సభలో కొద్దిగా సేపు గందరగోళం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని. కాంగ్రెస్ ప్రభుత్వాని నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఇందిరమ్మ ఇండ్లలో అనర్హులకు జాబితాలో పేర్లు ఉన్నాయని నిజమైన లబ్ధిదారులకు పేర్లు లేవని ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. పేదల ప్రజల నోట్లో మట్టి కొట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏ ఒక్క పేదవాడికి ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లును ఇస్తూ ఉంటే బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. పోలీసులు జోక్యం చేసుకొని బిజెపి నాయకులను శాంతింప చేశారు.



ఆలూరు గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులతో నాయకులు మదిలేటి మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ లు

## ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాల్సిందే

### మాదిలేటి మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ

చేవెళ్ళ, జనవరి 24(ప్రభాత ఉదయం): చేవెళ్ళ మండలం ఆలూరు గ్రామంలో గురువారం రాత్రి ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మద్దిలేటి మాదిగ, రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి క్యాసా రం.శంకర్ రావు మాదిగ హాజరైనారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీ లుగా వర్గీకరణ ఆయా రాష్ట్రాలలో వారి జనాభా లెక్కల ప్రతిపది కంగా చేయవచ్చు అని తీర్పు చెప్పిందన్నారు . మరు క్షణమే అసెంబ్లీలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్ర లో అమలుచేయడానికి కార్యాచరణ చేస్తాం అని ప్రకటించారన్నారు. అయితే నేటికీ నిర్లక్ష్యం చేస్తున్నందున ఫిబ్రవరి 7 న వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రంగా రెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున దప్పులతో ప్రతి మాదిగ రావలసిందిగా కోరుతున్నామన్నారు. గ్రామ కమిటీ యువకులంతా ఏకమై మా గ్రామంలో నుండి పెద్ద ఎత్తున బాగ స్వాములం అవుతామని విజవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొందాం అని నిర్ణయించుకొన్నారన్నారు .

**నూతన కమిటీని ఏర్పాటు :**

అధ్యక్షులు :- సంగెం.విజయకుమార్ మాదిగ
ఉపాధ్యక్షులు :- చనగల్ల.కుమార్ మాదిగ
ప్రధాన కార్యదర్శి:- చనగాళ్ళ.అశోక్ మాదిగ
సంయుక్త కార్యదర్శి:- చనగాళ్ల. మహేందర్ మాదిగ
ప్రచార కార్యదర్శి:- దప్పు రాజు మాదిగ
సంస్కృతిక కార్యదర్శి:- సీహెచ్ వెంకటేశ్ మాదిగ
కోశాధికారి ఎస్ రాజు మాదిగ

**సభ్యులుగా**

సీ హెచ్. రాజు మాదిగ, బి. సునీల్, సీ హెచ్ ప్రశాంత్, జి. మహేందర్, సీ హెచ్. నాగేష్ లు నియమితులైనారు. ఈ కార్యక్రమం చేవెళ్ళ మండల అధ్యక్షులు యు.ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది . షాబాద్ మండల ఇన్చార్జి హెచ్.మల్లికార్జున్ మాదిగ, సీనియర్ నాయకులు చంగళ్ళ నరసింహ మాదిగ, రమేష్, శంకర్ మండల నాయకులు మహేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## అమృత్ 2.0 పథకం కింద చేపట్టే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు

### అమృత్ 2.0 పథకం కింద రూ. 63.25 కోట్ల వ్యయంతో నీటి సరఫరా అభివృద్ధి పథకానికి శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి, ఎంపీ డాక్టర్ మల్లు రవి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి24(ప్రభాత ఉదయం) గద్వాల మున్సిపాలిటి పరిధిలో వచ్చే 50 సంవత్సరాల వరకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా అమృత్ 2.0 పథకం కింద చేపట్టే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలో నదీ అగ్రహారం ఫిల్టర్ బెడ్ వద్ద అమృత్ 2.%ా% పథకం ద్వారా మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులకు గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి మంత్రి జూపల్లి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... తాగునీటి సమస్యల పరిష్కారానికి అమృత్ 2.0 పథకం అత్యంత ప్రధానమైనదని, గద్వాల్ మునిసిపాలిటీలో తాగునీటి సమస్యల పరిష్కారానికి అమృత్ 2.0 పథకం కింద రూ. 63.25 కోట్ల వ్యయంతో నీటి సరఫరా అభివృద్ధి పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ. 28.75 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం , మున్సిపల్ సంస్థలు రూ. 34.50 కోట్ల భాగస్వామ్యంతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే 50 సంవత్సరాల వరకు గద్వాల్ పట్టణ ప్రజలు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టు పనులను అత్యుత్తమ నాణ్యతతో, శాస్త్రీయ పద్ధతుల్లో ప్రణాళిక బద్ధంగా చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమాల



అమృత్ 2.0 పథకం కింద రూ. 63.25 కోట్ల వ్యయంతో నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన దృశ్యం

కింద ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. రైతుల కోసం రూ. 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ ల వరకు ఉచితంగా విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం సబ్సిడీ వంటి పథకాల గురించి మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో, ఆర్థిక భారం తగ్గించడంలో, సమాజంలో సమగ్ర అభివృద్ధిని కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలులోకి వచ్చిందని, గద్వాల్ పట్టణ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా లక్ష్యంగా ఇది రూపుదిద్దుకుందన్నారు. సాంకేతికతను ఉపయోగించి నీటిని లిఫ్ట్ చేయడం,పైపుల ద్వారా ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. మెగా కాంట్రాక్టు అధికారులకు ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇళ్ల పథకం,రైతు భరోసా,రేషన్ కార్డ్ కోసం దరఖాస్తులు స్వీకరించబడుతాయన్నారు. ఈ పథకాల ద్వారా ప్రతి అర్హుడుకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అందించిన ఆరు హామీలు ప్రజల సంక్షేమానికి మైలురాయిగా నిలుస్తాయని, ప్రతి పథకాన్ని సమర్థంగా అమలు చేసి ప్రజలకు ఆర్థిక, సామాజిక అభివృద్ధి కల్పించడమే తమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... అమృత్ 2.0 పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహించబడుతుందని,ఈ పథకం ద్వారా గద్వాల్ ప్రజలకు నాణ్యమైన మంచి నీటి సరఫరా కల్పించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం గద్వాల్ పట్టణంలో ఉన్న వాటర్ స్కీమ్ గత 40 సంవత్సరాల క్రితం అమలులోకి వచ్చిందని అన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ఈ పథకం 50 సంవత్సరాల పాటు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, భవిష్యత్తులో గద్వాల్ ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చూడడం అమృత్ 2.0 పథక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పబ్లిక్ హెల్త్ ఈఈ. విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ దశరథ్, కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేశాం




చివరి కౌన్సిల్ సాధారణ సమావేశంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ కేశవ్..



కౌన్సిలర్లతో మున్సిపల్ కమిషనర్ దశరథ్,చైర్మన్ కేశవ్ ..



మహిళ కౌన్సిలర్లతో మున్సిపల్ చైర్మన్ కేశవ్

### మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్

### చివరి కౌన్సిల్ సమావేశంలో భావోద్వేగం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 24(ప్రభాత ఉదయం) గద్వాల మున్సిపల్ చివరి కౌన్సిల్ సమావేశం శుక్రవారం గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అధ్యక్షతన తీవ్ర భావోద్వేగాల మధ్య జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ కొలువు దీరి జనవరి 26తో ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా గద్వాల పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వైస్‌చైర్మన్ బాబర్ తో పాటు కౌన్సిలర్లు తమ ఐదేళ్ల కాలంలో చేసిన పనులను ప్రజలతో మమేకమైన అనుబంధాన్ని పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ మాట్లాడుతూ పదవులు శాశ్వతం కావని చేసిన సేవలు ప్రజల గుండెల్లో పదిలంగా నిలచిపోతాయన్నారు. రాష్ట్రంలోనే గద్వాల మున్సిపాల్టీ ఆదర్శంగా నిలిచిందని అభినందించారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ, తమకు అన్ని విధాలుగా అండగా ఉంటూ అభివృద్ధికి సహకరించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆప్యాయత, తన తోటి కౌన్సిలర్ల సహకారాన్ని మరువలేమని వారు బావోద్వేగానికి గురయ్యారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించి సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ దాశరథం, కౌన్సిలర్లు, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా?

**మొదటి పేజీ తరువాయి...**

దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. చంద్రబాబు నవంబర్‌లో లేఖ రాస్తే సీఎం రేవంత్ ఏం చేశారు..? బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు..? బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో సెక్షన్ 3ని సాధించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు సెక్షన్ 3పై ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్తే కనీసం కేవియట్ వేయరా..? ప్రభుత్వాన్ని అధికారులు సరిగ్గా మార్గదర్శకత్వం చేయట్లేదు. మంచి అడ్వకేట్లను పెట్టి సెక్షన్ 3 విషయంలో వాదించాలి కదా..? సాగునీటి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారు. మేడిగడ్డను పండబెట్టారు.. పాలమూరును పక్కకు పెట్టారు. ఇప్పటికైనా నదీ జలాలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి. అఖిలపక్షం వేస్తే సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఏపీ మాజీ సీఎస్ ఆదిత్యానాథ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ విషయంలో రేవంత్ గురుదక్షిణ చెల్లించారేమో..? తుంగభద్రను గండికొట్టేందుకు ఏపీ, కర్ణాటక యత్నాలు చేస్తున్నాయి. ఏపీ, కర్ణాటక తుంగభద్రకు గండి కొడుతుంటే సీఎం ఏం చేస్తున్నారు..? 2017లో ఏపీ ఇలాంటి ప్రయత్నం చేస్తే గట్టిగా అడ్డుకున్నాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## మీర్‌పేట్ మర్డర్ కేసులో మరింత లోతుగా విచారణ

**మొదటి పేజీ తరువాయి...**

పోలీసులనే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను కోర్టులో తేల్చుకుంటానంటూ వారికి సవాల్ చేసినట్లు సమాచారం. అటు, ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల వారు కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని బంధువుల ఇళ్లకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి ఈ నెల 15న భార్య వెంకటమాధవిని హత్య చేశాడు. వీరు రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ పీఎస్ పరిధిలోని బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్యను చంపడానికి ముందే పిల్లలను పండగ సెలవులకు హైదరాబాద్‌లోనే ఉంటున్న తాతగారి ఇంటికి పంపేశాడు. సంక్రాంతి రోజున భార్యను హత్య చేసిన అనంతరం మటన్ నరికే కత్తితో మృతదేహాన్ని ముక్కలు చేశాడు. ఆ తర్వాత శరీర భాగాలను కుక్కర్ లో ఉడికించాడు. అనంతరం వాటిని రోకలితో దంచి పొడి చేశాడు. ఆ పొడిని జిల్లెలగూడ చెరువులో పడేశాడు. ఈ నెల 17న అత్తగారికి ఫోన్ చేసి భార్య కనిపించడం లేదని చెప్పాడు. కూతురు అదృశ్యంపై వారు ఈ నెల 18న పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారించిన పోలీసులు భర్త గురుమూర్తిపై అనుమానంతో తమదైన శైలిలో విచారించగా అసలు నిందితుడని తేలింది. భార్యను చంపడానికి ముందు ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ట్రయల్ వేసినట్లు పోలీస్ విచారణలో వెల్లడైంది. అయితే, తొలుత అనుమానంతోనే భార్యను హత్య చేసినట్లు భావించిన పోలీసులకు విచారణలో మరిన్ని విషయాలు తెలిశాయి. నిందితునికి మరో మహిళతో అక్రమ సంబంధం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే తన భార్యను చంపి ఉంటాడని భావిస్తున్నారు. గురుమూర్తి ఫోన్ చూసిన పోలీసులకు దీనిపై ఓ క్లారిటీ వచ్చింది.

## ముగిసిన సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన

**మొదటి పేజీ తరువాయి...**

ఫౌండేషన్ సంయుక్తంగా ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఆయా సంస్థల ద్వారా రాష్ట్రంలో 25,800 ఉద్యోగాలు రానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కాగా.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది.

## కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

**మొదటి పేజీ తరువాయి...**

డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడుప దాటడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్ల గ్రామాలు పట్టణాలు వృద్ధి సాధించాయన్నారు. దేశంలో 3 శాతం కన్నా తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు స్వచ్ఛతలో 30 శాతం అవార్డులు వచ్చాయన్నారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యపడిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఆడ బిడ్డలు నీటికోసం బిందెలు, కుండలతో రో÷-డడెక్కలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం క్రైమ్ రేట్ పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, గాలి మోటార్లలో తిరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కోటి 67 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం క్రింద ఇచ్చే రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్‌ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నారు.

## గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదు

**మొదటి పేజీ తరువాయి...**

కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

# హైదర్‌గూడ గాంధీ విగ్రహాన్ని గ్రానైట్‌తో ముస్తాబు చేయించిన మ్యాడం రామేశ్వర్ రావు


గ్రానైట్ వేయక ముందు


గ్రానైట్ వేశాక

బుద్వేల్, జనవరి24(ప్రభాత ఉదయం): హైదర్ గూడ బస్తీ కూడలి లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం చుట్టురా, విగ్రహానికి టీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిది మ్యాడం రామేశ్వర్ రావు గ్రానైట్ వేయించారు. గ్రామ పంచాయతీలు ఏర్పడిన తొలి రోజులలో తమ పెద్ద నాన్న దివంగత మ్యాడం పురుషోత్తం సహకారంతో తన తండ్రియైన దివంగత మ్యాడం గోపాల స్వామీ హైదర్ గూడ లో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ఆ విగ్రహం చుట్టు షాబాద బండలు మాత్రమే ఉండటంతో తమ పెద్దనాన్న, తండ్రి జ్ఞాపకార్థం మ్యాడం రామేశ్వర్ రావు ముందుకు వచ్చి రూ. 1. 3లక్షలు ఖర్చు చేసి గ్రానైట్ తో అందంగా ముస్తాబు చేయించారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడానికి గాను ఈ విదంగా ముస్తాబు చేయడం జరిగిందని మ్యాడం రామేశ్వర్ రావు వివరించారు.

### సర్పంచ్‌గా మ్యాడం పురుషోత్తం ఆయనకు సహకారంగా మ్యాడం గోపాలస్వామీ చేసిన సేవలను గుర్తు చేసుకున్న బస్తీ వాసులు:

హైదర్ గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా మ్యాడు పురుషోత్తం ఉన్న సమయంలో ఆయన సోదరుడు మ్యాడం గోపాలస్వామీ సహకారంతో గాంధీ విగ్రహాన్ని జైపూర్ నుంచి ఎంతో కష్టపడి ట్రైయిన్ లో తీసుకువచ్చి ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. అప్పట్లోనే బస్తీ కూడలిలో గాంధీ భవనాన్ని నిర్మాణం చేశారన్నారు. ప్రస్తుతం బస్తీలో ఉన్న హైదర్ గూడ ప్రాథమికోన్నత పాఠశాలను కూడా ప్రైవేటు వ్యక్తులతో మాట్లాడి స్తలం తీసుకుని ఏర్పాటు చేయించారని గుర్తు చేసుకున్నారు. వారి జ్ఞాపకాలను పదిలం చేస్తు మ్మాడం రామేశ్వర్ రావు గాంధీ విగ్రహం చుట్టురా గ్రానైట్ వేయించడం సంతోషకరమని బస్తీ వాసుల తెలిపారు.


మ్యాడం రామేశ్వర్ రావు


హైదర్ గూడ గాంధీ విగ్రహం


రాజేంద్రనగర్ డివిజన్ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు

## రాజేంద్రనగర్ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్యక్షులుగా బి.క్రిష్ణ

రాజేంద్రనగర్, జనవరి24(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ 'వెల్ఫేర్ అసోసియేషన్ రాజేంద్రనగర్ డివిజన్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. దుర్గానగర్ లోని గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో అసోసియేషన్ రీజినల్ కమిటీ అద్యక్షుడు జైపాల్ రెడ్డి, కార్యదర్శి యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి లు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడుగా బి. కృష్ణ :

విద్యుత్ ఎస్సీ ఎస్టీ రాజేంద్రనగర్ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా బి క్రిష్ట. ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.కిషన్, కార్యదర్శిగా జి.మహేశ్, సంయుక్త కార్యదర్శులుగా పరశురాములు, ఎ.వినోద్ కుమార్. కార్యనిర్వాహక కార్యదర్శులుగా పి.కుమార్, నర్సింహ్మా, మహిపాల్,సహయ కార్యదర్శులుగా కె.వినోద్ కుమార్, బి.రాకేశ్, అదనపు కార్యదర్శులుగా నర్సింహ్మా, రాజు, కోశాధికారిగా సంపత్ నియమితులైనారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కేంద్ర కార్యాలయం నుం చి వచ్చిన సంఘం నాయకులు అర్జున్, వెంకటేశ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.


కొండయ్య


రోడ్డుపై బైఠాయించిన బంధువులు

## కరెంటు షాక్‌తో ఓ కార్మికుడు మృతి, న్యాయం చేయాలంటు కుటుంబ సభ్యుల ఆందోళన

బుద్వేల్, జనవరి24(ప్రభాత ఉదయం) : లక్ష్మీగూడ లోని వరుణ్ ట్రేడర్స్ లో స్టీల్ అన్ లోడ్ చేస్తుండగా ఓ అడ్డా కార్మికునికి కరెంటు షాక్ కొట్టి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మీగూడ ప్రాంతంలో గురువారం సాయంత్రం జరిగింది. మరణించిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని శుక్రవారం ఆయన బందువులు మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... షాద్ నగర్ కొత్తురు నుంచి గురువారం సాయంత్రం లక్ష్మీగూడ లోని వరుణ్ స్టీల్ కు డీసీఎం లో స్టీల్ వచ్చింది. లారీ డ్రైవర్ అడ్డా మీద ఉండే సంతోష్ నగర్ కు చెందిన ముగ్గురు కార్మికులు కంబాలపల్లి కొండయ్య (36), పర్వతాలు, కొండల్ అనే వ్యక్తులను మాట్లాడుకున్నాడు. వీరు లక్ష్మీగూడలోని వరుణ్ ట్రేడర్స్‌లో స్టీల్ అన్లోడ్ చేస్తుండగా, ఆ దుకాణం యజమాని వరుణ్ జాగ్రత్త కోసం దుకాణంలో అది వరకే ఉన్న స్టీల్ ను ఎవరు దొంగిలించకుండ కరెంటు షాక్ పెట్టుకున్నాడు. అది గమనించని కార్మికులు శుక్రవారం సాయంత్రం వచ్చిన స్టీల్ ఆన్లోడ్ చేస్తుండగా కొండయ్య అనే వ్యక్తికి కరెంట్ షాక్ తగిలింది. చాలా సేపటి వరకు అతనిని ఆసుపత్రికి తీసుకువెళ్ళ లేదు. ఆ తర్వాత ఓవైసీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కొండయ్య మరణించినట్లు వైద్యులు తెలిపారు.

### నష్టపరిహారం చెల్లించాలంటు నిరసన

కొండయ్య మరణానికి కారణమైన వరుణ్ ట్రేడర్స్ యజమాని వరుణ్ పై చర్యలు తీసుకోవాలని, కొండయ్య కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన బందువులు శుక్రవారం మైలారేవుపల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. పోలీస్ స్టేషన్ ముందు గల రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు సర్దిచెప్పి వరుణ్ ట్రేడర్స్ యజమానితో మాట్లాడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మైలారేవుపల్లి ఇన్ స్పెక్టర్ నరేందర్ తెలిపారు.

## బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీ నుంచి ఓ వ్యక్తి అదృశ్యం


వికాస్ సింగ్

బుద్వేల్, జనవరి24(ప్రభాత ఉదయం): ఈ నెల 18న ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... బుద్వేల్ రైల్వేస్టేషన్ లో నివాసం ఉండే వికాస్ సిం గ్(25) ఈ నెల 18న ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. అతనికోసం ఎం త వెదికిన ఫలితం కనిపించలేదు. ఆయన అన్న భీమ్లేష్ కుమార్ తమ తమ్ముడు కనిపించలేదని మైలార్దేవుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ పైడీ నాయుడు దర్యాప్తు చేస్తున్నారు. వికాస్ సింగ్ ఆచూకి తెలిసన వారు మైలార్దేవపల్లి పోలీస్ స్టేషన్ 9490617459 నెంబర్ లో సమాచారం ఇవ్వాలన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి వెంకటేశ్వర్ రావు

## బాలికల రక్షణను మనందరి బాధ్యతగా భావించాలి

### జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని సునంద
### లితెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బాలికల దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి24(ప్రభాత ఉదయం)బాలికల సాధికారిత, సమానత్వం సాధన దిశగా జరిగే కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునంద, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారిణి డాక్టర్ ప్రియాంక, కేటిదొడ్డి ఎంఈఓ వెంకటేశ్వర రావు అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కేటిదొడ్డి మండలం పాతపాలెం రైతువేధికలో తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య (Tass) ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆధ్వర్యంలో బాలికల ఉచిత ఉన్నత విద్యకు ప్రభుత్వం చట్టబద్దత కల్పించాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునంద మాట్లాడుతూ... బాలికల రక్షణను మనందరి బాధ్యతగా భావించాలన్నారు. సామాజిక, ఆర్థిక, ఆరోగ్యపరంగా బాలికల ఉన్నతికోసం సమష్టిగా చర్యలు చేపట్టాల్సి వుందన్నారు. బాలికలు అని రంగాల్లో రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు. బాలికలు వారి గోల్ రీచ్ అయ్యేంతవరకు చదువుకోవాలని సూచించారు. విద్యార్థినిలు ఎన్ని ఆటంకాలు వచ్చిన చదువు మధ్యలో ఆపకూడదని అన్నారు. జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారిణి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకున్నప్పుడే సమాజంలో సమాన అవకాశాలు అందుకోగలమన్నారు. ఆడపిల్లల సమానత్వ సమాఖ్య జిల్లా కన్వీనర్ మంజుల మాట్లాడుతూ బాలికలకు విద్య కోసం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి వారి పై చదువులకు తోడ్పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపియు నరసింహ, సిడిసి మెంబర్లు జయ భారతి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## నేడు హిమాయత్ సాగర్, కిస్మత్‌పూర్, శివరాంపల్లిలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/బండ్లగూడ, జనవరి 24(ప్రభాత ఉదయం) శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని చింతల్ మెట్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:00 నుండి 11:30 వరకు వాదే ఈ సులేమాన్ నగర్, అక్బర్ హిల్స్, పహాడీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటి నుండి ఒకటిన్నర వరకు సులేమాన్ నగర్, చింతల్ మెట్, పహడి, ఎన్టీఆర్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు బాబా నగర్, హసన్ నగర్, పహడి, అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.


### హిమాయత్ సాగర్ సెక్షన్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల సన్ సిటీ విద్యుత్ పీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు పరమేష్ హెూటల్, వెస్ట్ అండ్ కాలనీ, హైదర్ షాకోట్, శాంతినగర్, హిమగిరి కాలనీ రోడ్ నెంబర్ 1 నుండి 7 వరకు, లక్ష్మీ నగర్, భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు రాధా నగర్ ఫేస్ 1, 2, పద్మశ్రీ హిల్స్, నర్సిరెడ్డి రోడ్ నెంబర్ 1 నుండి 10 వరకు, ఇంద్రారెడ్డి 60 గజాలు, అబార్ కాలనీ, పేరం చెరువు, కేకే కాలనీ, జే ఎన్ ఎన్ ఆర్ యు యం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు గృహకల్ప, తీరం చెరువు, రాజీవ్ గృహకల్ప భవన సముదాయాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

### కిస్మత్ పూర్ సెక్షన్ లో...

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు సరస్వతీ విద్యాపీఠం, భవాని కాలనీ, శ్రీ రి ఎంక్లేవ్, శ్రీనివాస ఎంక్లేవ్, ధాత్రి లేఔట్, ఆనంద్ నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగిర్, పోచమ్మ గుడి, వికాస్ నగర్, కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 1:00 వరకు కిస్మత్పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తి, శ్రీకృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాస్, ఓఎన్ ఎక్స్ విల్లాస్, గృహ శిల్పి, గిరి దారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## పొగమంచు కారణంగా విద్యుత్ స్థంబాన్ని ఢీ కొట్టిన కారు




విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న స్తంభాలను ఢీ కొని నుజ్జు నుజ్జు అయిన కారు ముందు భాగం.. ధ్వంసమైన విద్యుత్ స్తంభాలు

బుద్వేల్ జనవరి24(ప్రభాత ఉదయం): పొగ మంచు కారణంగా బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ ఎస్బీఐ బ్యాంకు సమీపంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు సంబంధించిన విద్యుత్ స్థంబానికి ఓ కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు బాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యింది. శుక్రవారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో ఈ సంఘటన జరిగిందని పోలీసులు చెబుతున్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న రెండు స్థంబాలు విరిగి పడిపోయాయి. కారులోని బెలూన్స్ తెరచుకోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. కారు చందానగర్ ప్రాంతానికి చెందిన వారిదిగా అనుమానిస్తున్నారు. ఈ విషయమై రాజేంద్రనగర్ ఎస్ఐ కిషోర్ ను వివరణ కోరగా కారు యజమాని వివరాలు తెలియరాలేదన్నారు. అతని ఫోన్ నెంబర్ తీసుకుని ఫోన్ చేసినా తీయడం లేదన్నారు. బండ్లగూడ విద్యుత్ అధికారులు కారు అజాగ్రత్తగా నడిపి తమ విద్యుత్ స్థంబాలు రెండు విరిగిపోవడానికి కారణమయ్యారని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారన్నారు. దీనిపై విచారణ చేస్తున్నామని ఎస్ఐ కిషోర్ తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి


ట్రాఫిక్ అవగాహన ర్యాలీ లో పాల్గొన్న విద్యార్థులు..


ర్యాలీలో ట్రాఫిక్, ఆర్టీసీ అధికారులు

బుద్వేల్, జనవరి24(ప్రభాత ఉదయం): వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తు వాహనాలను నడపాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఎ.బాలాజీ, ఇన్స్పెక్టర్ జి.రాజేం దర్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ఆధ్వర్యంలో శుక్రవారం బుద్వేల్ లో డ్రైవర్స్ డే నిర్వహించారు. బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి బస్సు డిపో నుంచి పీడీపీ చౌరస్తా వరకు వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబందనలనుఎతెలియజేస్తు ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు విద్యార్థులు గులాబీ పువ్వులు అందజేస్తు ట్రాఫిక్ నిబందనలను పాటించాలంటు సూచనలు చేశారు. ఈ సందర్గంగా ట్రాఫిక్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ, మైనర్లు ఎట్టి పరిస్థితులలో వాహనాలను నడపరాదన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. లైసెన్సు లేకుండ వాహనాలను నడపవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయని గుర్తు చేశారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు. సిగ్నల్ జంప్ లు చేయవద్దన్నారు. ఈ ర్యాలీలో బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.ఎల్ ఝాన్సీరాణి, రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ బద్రి నారాయణ, ట్రాఫిక్ ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ జి.శ్రీనివాస్రావు, బస్సు డిపో మెకానికల్ ఇంజనీరు నీలిమ, ఎస్టీఐ సుశీలలు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన. డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో డ్రైవర్లుగా పనిచేస్తు ఇప్పటి వరకు ఎలాంటి ప్రమాదాలు చేయకుండ ఉన్న డ్రైవర్లను ఘనంగా సన్మానిం చారు.



గ్రామసభలో పాల్గొన్న పెద్ద తూప్ర నాయకులు, ప్రజలు

## అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేయాలి

**పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య**

**పెద్ద తూప్రా గ్రామంలో విజయవంతంగా ముగిసిన గ్రామసభ**

శంషాబాద్, జనవరి 24( ప్రభాత ఉదయం) పెద్ద తూప్రా గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన గ్రామసభ విజయవంతంగా ముగిసింది. గ్రామ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇళ్ల స్థలాలు. ఇందిరమ్మ ఇల్లు. రేషన్ కార్డుల కోసం గ్రామస్తులు పెద్ద ఎత్తున దరఖాస్తులు అందజేశారు. దరఖాస్తు దారుల ఆర్జీలను పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య. స్థానిక నాయకులు మహమ్మద్ గౌస్. టి రమేష్. అంజయ్య. దిద్యాల అశోక్. టి యాదయ్య. బొగ్గుల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన శ్వేత రవీందర్ రెడ్డి దంపతులు



కొత్తకోట, జనవరి 24(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో భక్త మార్కండేయ స్వామి ఆలయంలో పట్టణ కేంద్రానికి చెందిన బాలయ్య గారి శ్వేత రవీందర్ రెడ్డి దంపతులు శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తకోట మండలం శివ స్వాములు పాల్గొని వారి కుటుంబాన్ని ఆశీర్వదించారు.



## చివరిఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు

**ఇరిగేషన్ ఈ ఈ కేశవరావు**

కొత్తకోట, జనవరి 24(ప్రభాత ఉదయం) బీమా ప్రాజెక్టులో భాగమైన శంకర్ సముద్రం రిజర్వాయర్ లో నీటిమట్టం తగ్గకుండా..చివరి ఆయకట్టు పొలాల వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నీటిపారుదల శాఖ ఈఈ కేశవరావు,డి ఈ ఎల్ల స్వామి వారిని తీసుకెళ్లి శంకర్ సముద్రం రిజర్వేయర్ ను పరిశీలించారు.సాగునీరు నిర్దేశిత షెడ్యూలు ప్రకారంగా పర్యవేక్షించి యాసంగి పంట పండించే రైతులకు ఎటువంటి లోపం రాకుండా సాగునీరు అందించేందుకు సక్రమంగా సమృద్ధిగా నీటిని రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని నీటిపారుదల శాఖ ఈ ఈ కేశవరావు కి ఫోన్ ద్వారా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశించారు. లిఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ పి చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబు) గుంత రమణ, కోటీశ్వర్ రెడ్డి,నరుకుల యాదగిరి, సాయిల్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, నిర్విన్ రామకృష్ణ, రైతులు ఆకుల శ్రీనివాసులు, వెంకటన్న,రమేష్, బొయ్య వెంకటన్న, దేవన్న,కురుమూర్తి, అంజన్న, అలీ బాబా, తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాం: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**సంక్షేమ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి: అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి24(ప్రభాత ఉదయం)అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. గద్వాల మండలంలోని పూడూరులో శుక్రవారం జరిగిన గ్రామ సభలో గద్వాల ఎమ్మెల్యే తో పాటు అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయాలకతీతంగా అర్హులను పథకాలకు ఎంపిక చేయాలని సూచించారని చెప్పారు. ఏదైనా కారణంతో అర్హత ఉండి జాబితాలో పేర్లు రాకపోతే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా పథకంలో సాగుకు యోగ్యం కానీ భూములను తొలగించామని, సాగు భూములకే రైతు భరోసా వర్తింపచేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు మూడు దఫాలుగా జాబితాలు తయారు చేశామన్నారు. మొదటి విడతలో ఇళ్ల స్థలాలు ఉండి అర్హత ఉన్న వారికి, రెండో జాబితాలో ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, రుణమాఫీ చేసిందన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సత్యం రెడ్డి, విక్రమ్ సింహరెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ మాజీ జడ్పిటిసి లు ప్రభాకర్ రెడ్డి , రాజశేఖర్ , ఆలయం కమిటీ డైరెక్టర్ వీరేష్, నాయకులు అజయ్ , లక్ష్మీకాంత్ రెడ్డి, పూడూరు శ్యామ్ రెడ్డి, కేశవరెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రఘు నాయుడు, పూడూరు చిన్నయ్య, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు




మల్దకల్ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



మండల కేంద్రం లో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావు

## అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి24(ప్రభాత ఉదయం)ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలని సంకల్పంతో ఈ ప్రజా పాలన ఏర్పాటు చేయడం జరిగిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్దకల్ మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి గద్వాల ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల క్రింద అర్హులైన లబ్ధిదారులు గా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా అర్హులను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామ సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడా అర్హులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు.

### ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

ఇల్లులేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్దకల్ మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణా నికి జిల్లా అదనపుకలెక్టర్ నర్సింగ్ రావుతో కలిసి గద్వాల ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఇంటి నమూనాను మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించా లని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంట్రారాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీతారామ రెడ్డి, సత్యం రెడ్డి, విక్రమ్ సింహరెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో వైఎస్ ఛైర్మన్ విష్ణు, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మండలం నాయకులు అజయ్, తూం కృష్ణ రెడ్డి గోపాల్ రెడ్డి, శివారెడ్డి, నరసింహ రెడ్డి, వెంకటన్న, రాజు, యాకోబు ,నర్సింహులు , లక్ష్మన్న, నరేందర్ , మధు నాయకి, రాముడు, జీవన్ రెడ్డి ఆంజనేయులు, రాధాకృష్ణ రెడ్డి, పరుశురాముడు, తిమ్మరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ సెక్రటరీ ప్రవీణ్, మండలం యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల పీజీ సెంటర్‌ను సందర్శించిన న్యాక్ బృందం



ఫైల్స్‌ను పరిశీలిస్తున్న న్యాక్ పీర్ కమిటీ సభ్యులు ఆచార్య అన్నస్వామి నారాయణమూర్తి,



పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న కళాశాల అధికారులు ,సిబ్బంది

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి24 (ప్రభాత ఉదయం) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి వచ్చిన న్యాక్ పీర్ కమిటీ సభ్యులు ఆచార్య అన్నస్వామి నారాయణమూర్తి, డాక్టర్ జయశ్రీ, పాలమూరు విశ్వవిద్యాలయం సభ్యులు డాక్టర్ నాగం కుమార స్వామి శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ పీజీ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి న్యాక్ పీర్ కమిటీ సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ముందుగా వారికి కళాశాల విద్యార్థినిలు అడ్మినిస్ట్రేషన్ భవనం నుంచి పూర్ణకుంభం, తెలంగాణ బోనం, కోలాటాల మధ్య సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం న్యాక్ పీర్ బృందం సభ్యుల బృందం కళాశాలలో పత్రాలు, రిజిష్టర్లు, పరిశోధనా పుస్తకాలు, తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి, సినియర్ అధ్యాపకులు బందర పల్లి అరవింద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె.మహేందర్, డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ గోపినాథ్ రాథోడ్, గణేష్, డాక్టర్ రవి శేరిన్, ఆంజనేయులు అధ్యాపక బృందం , బోదనేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ఠ కోసం దాతలు విరాళాలు



ఆలయ కమిటీకి చెక్కు అందజేస్తున్న మాజీ ఎంపీపీ సాక బాల నారాయణ



ఆలయ కమిటీ ప్రతినిధులకు నగదు అందజేస్తున్న వెంకటాచారి

కొత్తకోట, జనవరి 24(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చారు. శుక్రవారం పట్టణానికి చెందిన స్వర్గీయ సాక సుశీలమ్మ , సాక తిమ్మప్ప జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు , కుమారులు మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాక బాలనారాయణ, సాక వెంకటయ్య, సాక నరసింహా , సాక రాము 4,04,464 వేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ కి అందజేశారు . మరో దాత శ్రీ గురురాఘవేంద్ర జ్యూవెలర్స్ యజమాని వెంకటయ్య చారి కుటుంబ సభ్యులు శ్రీకృష్ణ ఆలయ విగ్రహ ప్రతిష్ట కొరకు 10,016 రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ దాతలకు శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.



## ఘనంగా కర్పూరి ఠాగూర్ జయంతి

**కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు**

కొత్తకోట, జనవరి 24(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమం లో వక్తలు మాట్లాడుతూ... కర్పూరి ఠాగూర్ చిన్నతనం నుంచి కష్టపడి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన విషయంపై గుర్తు చేశారు.ఈ వేడుక లో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఏ ఎం కృష్ణయ్య నాయి , గౌరవ అధ్యక్షులు జి ,భాస్కర్ నాయి సహాయ ,సమాచార కార్యదర్శి ఎం చంద్రమోహన్ నాయి, సహాయ కార్యదర్శి జి రాజేష్ నాయి , ప్రధాన కార్యదర్శి ఎం యాదగిరి నాయి , వనపర్తి జిల్లా సలహాదారులు ఎం రామస్వామి నాయి , జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు నాయి , జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ భాస్కర్ నాయి , సంఘం ప్రతినిధులు ఏ మాసన్న నాయి, ఏ యం సత్యనారాయణ నాయి, ఎం సురేష్ నాయి, ఎం రాములు నాయి, జి నాగరాజు నాయి జి రమేష్ నాయి, ఎం రమేష్ నాయి జి ఆర్ భాస్కర్ నాయి , ఎం నారాయణ నాయి, జి శ్రీనివాసులు నాయుడు, ఏం నరేందర్ నాయి, ఏ.బాలకృష్ణ నాయి జి శ్రీనివాసులు నాయి ,జి రవి నాయి , సంఘం యువకులు జి జనార్ధన్ నాయి , ఏ రఘు నాయి ,మహేష్ నాయి ,జి రాజు నాయి, జి సుధీర్ నాయి ,ఎస్ శివరాజు నాయి, ఎం అశోక్ నాయి ,ఎం అనిల్ నాయి , ఎం బాలకృష్ణ నాయి , రిపోర్టర్ గోపి నాయి పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608